టి- మీడియా న్యూస్ ఏజెన్సీ & మీడియా కన్సల్టెన్సీ
GST IN - 36FDKPS 1308PZX
అన్ని పార్టీలు వారికి రాజకీయ ఉపన్యాస పాయింట్స్
- ప్రత్యేక (డిజిటల్, ప్రింట్) సంచికలు
- సోషల్ మీడియా సర్వీసెస్
- పత్రికలకు వార్తలు, స్టోరీలు
- అన్నిరకాల యాడ్స్ డిజైనింగ్
tmedia.net.in, epaper.tmedia.net.in, News Agency & Media Consultancy, Youtube Channel, Facebook, Instagram, Twitter
ప్రెస్‌మీట్ ఏర్పాటు, ప్రెస్‌నోట్లు తయారీ, ప్రత్యేక దిన పత్రిక డిజిటల్ ఎడిషన్‌లు కోసం
దేశంలో ఎక్కడి వారు అయిన సంప్రదించండి :
8919710365 కు కాల్ చేయండి

ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం

# టీ-మీడియా

సామాజికం.. ప్రజల పక్షం...

సంపుటి : 12
సంచిక : 78
పేజీలు : 3
శుక్రవారం 31 అక్టోబర్, 2025
GSTIN:36FDKPS1308P1ZX | Digital, tmedia.net.in
ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ

# తుఫాన్ నష్టానికి పరిహారం అందేలా కృషి



- మంత్రి తుమ్మల నాగేశ్వర రావు
- అంచనాల తయారీకి ఆదేశాలు జారీ

**టీ మీడియా, అక్టోబర్ 30, ఖమ్మం:**

మొంథా తుఫాన్ కారణంగా పేద ప్రజలు కోల్పోయిన ఇండ్లు, పశువులు, పంట, ఇతర నష్ట పరిహారం అందేలా ప్రభుత్వం చర్యలు చేపడుతుందని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళి శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు తెలిపారు. మంత్రివర్యులు, గురువారం తుఫాన్ ప్రభావిత ప్రాంతాలైన కాల్వ ఒడ్డు బ్రిడ్జ్, నయాబజార్ ప్రభుత్వ పాఠశాలలో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రం, వెంకటేశ్వర నగర్, బొక్కలగడ్డ లలో పర్యటించారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ వాతావరణ శాఖ మొంథా తుఫాన్ పై సమాచారం అందించిన వెంటనే జిల్లా కలెక్టర్, యంత్రాంగంను అప్రమత్తం చేసి ముందస్తు చర్యల్లో భాగంగా లోతట్టు ప్రాంతాల ప్రజలను రిలీఫ్ క్యాంపులకు తరలించడం జరిగిందని అన్నారు. రిలీఫ్ క్యాంపులో ఉన్న లోతట్టు ప్రాంతాల ప్రజలకు నాణ్యమైన భోజన సౌకర్యాలు కల్పించామని అన్నారు. రాత్రి నిద్ర పోకుండా ఎగువ ప్రాంతాల నుంచి వస్తున్న వరదను ప్రతి అరగంటకు ఒకసారి మానిటర్ చేస్తూ జిల్లా యంత్రాంగం పని చేసిందని



మంత్రి ప్రశంసించారు. మున్నేరు నది 26 అడుగుల ఎత్తులో ప్రవహించిందని, నెమ్మదిగా నీటి ప్రవాహం తగ్గుతుందని మంత్రి అన్నారు. మున్నేరు నది పరివాహక ప్రాంతంలో ప్రాణ నష్టం జరగకుండా ప్రజలను కాపాడిన కలెక్టర్, పోలీసులకు, మున్సిపల్ కమీషనర్, ఇతర యంత్రాంగానికి మంత్రి అభినందనలు తెలియజేశారు. మొంథా తుఫాన్ వల్ల దెబ్బతిన్న పంట నష్టం అంచనాలను తయారు చేయాలని ముఖ్యమంత్రి జిల్లా కలెక్టర్లకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారని మంత్రి తెలిపారు. జరిగిన పంట నష్టాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి పక్కా రిపోర్టు అధికారులు తయారు చేస్తారని మంత్రి తెలిపారు. తడిసిన ధాన్యం కూడా కొనుగోలు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. కేంద్ర ప్రభుత్వం సహకరించక పోయిన నష్టపోయిన ఎకరానికి 10 వేల రూపాయల పరిహారం అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని అన్నారు. 80 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం, 11 లక్షల మెట్రిక్ టన్నుల మొక్కజొన్న కొనుగోలుకు చర్యలు చేపట్టామని మంత్రి తెలిపారు. ప్రస్తుత సీజన్ లో మున్నేరు నది రిటైనింగ్ వాల్ పనులు పూర్తి చేస్తే భవిష్యత్తులో ఖమ్మం నగరానికి ఎటువంటి ప్రమాదం ఉండదని మంత్రి తెలిపారు. రిటైనింగ్ వాల్ పూర్తి చేయడంలో ప్రజలు సహకారం అందించాలని మంత్రి విజ్ఞప్తి చేశారు. అనంతరం మంత్రి దంసలాపురం వరద ప్రభావిత ప్రాంతంలో పర్యటించి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం మేయర్ పునుకొల్లు నీరజ, ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ అభిషేక్ అగస్త్య, ఖమ్మం మార్కెట్ కమిటీ చైర్మన్ హన్మంతరావు, జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య, జిల్లా ఉద్యానవన అధికారి మధుసూదన్, కార్పొరేటర్లు, ప్రజా ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# ఉద్యమనాయకులకు పురిటిగడ్డ

## ఉసిరికాయలపల్లి భూపోరాటాలకు ఉద్యమగడ్డ

- ఆదర్శవంతురాలు జమిలి
- జమిలి సంస్మరణ సభలో తమ్మినేని, జాన్‌వెస్లీ

**టీ మీడియా, అక్టోబర్ 30, సింగరేణి (కారేపల్లి):**

ఉద్యమ నాయకులను అందించిన పురిటిగడ్డ, భూపోరాటాల ఉద్యమగడ్డ ఉసిరికాయలపల్లి అని సీపీఐ(ఎం)కేంద్ర కమిటీ సభ్యులు తమ్మినేని వీరభద్రం అన్నారు. ఇటీవల మృతి చెందిన తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి మూడ్ శోభన్ మాతృమూర్తి జమిలి సంస్మరణ సభ గురువారం సింగరేణి మండలం ఉసిరికాయలపల్లిలో మాజీ సర్పంచ్ బానోత్ బన్సీలాల్ అధ్యక్షత జరిగింది. ఈసభలో తమ్మినేని వీరభద్రం, సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీలు పాల్గని జమిలి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఈసందర్భంగా తమ్మినేని మాట్లాడుతూ ఉసిరికాయలపల్లి ప్రాంతంలో సీపీఐ(ఎం) నేర్పిన భూ పోరాటం ద్వారా భూస్వామి పర్సా కృష్ణారావు కు చెందిన 6 వేల ఎకరాల భూమిని పంచిన చరిత్ర ఉందన్నారు. తర్వాత పోరాటాల పరిణామంలో భూస్వాములే దిగివచ్చి ఉదార స్వభావం చూపారన్నారు. ఎంతో చరిత్ర ఉన్న ఉసిరికాయలపల్లి నుండి మూడ్ శోభన్ లాంటి నాయకత్వం వచ్చిందన్నారు. నిరుపేద కుటుంబమైనా తమ కుమారులు ఉన్నతంగా

మిగతా 3లో...

# పంటలను పరిశీలించిన కలెక్టర్

- వ్యవసాయం వైపు దృష్టి సారించాలని సూచనలు



**టీ మీడియా, అక్టోబర్ 30, టేకులపల్లి**

మండలంలోని తంగిళ్ళ తండా గ్రామంలో గురువారం తుఫాను ప్రభావంతో దెబ్బతిన్న వరి మరియు పత్తి పంటలను జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ప్రత్యక్షంగా సందర్శించి నష్టాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన రైతు గాంధీకి చెందిన వరి పొలాన్ని సందర్శించి పంట పరిస్థితిని సమీక్షించారు. పొలంలో నీరు నిల్వ ఉండటం వల్ల పంట మరింత నష్టానికి గురయ్యే అవకాశం ఉన్నందున వెంటనే నీటి నిల్వను తొలగించి, వరి కోతను త్వరితగతిన చేపట్టాలని రైతులకు సూచించారు. పంట నష్టాన్ని తగ్గించుకోవడమే కాకుండా రైతుల ఆర్థిక స్థితి దెబ్బతినకుండా చూడటం అత్యవసరమని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా రైతులతో మాట్లాడిన కలెక్టర్ పత్తి సాగు చేస్తున్న రైతులు పత్తి అనంతరం మునగ సాగు వైపు దృష్టి సారించాలని సూచించారు. మునగ సాగు చేయడం ద్వారా ఇప్పటికే జిల్లాలో చాలామంది రైతులు అధిక లాభాలను ఆర్జిస్తున్నారని, వారిని ఆదర్శంగా తీసుకొని మునగ సాగు ద్వారా తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభాలు పొందాలని సూచించారు. అదేవిధంగా వరి సాగు చేసే రైతులు, ముఖ్యంగా బోరు సౌకర్యం ఉన్న వారు, సగం భూమిలో ఆయిల్ పామ్ సాగు చేయడం ద్వారా దీర్ఘకాలికంగా అధిక లాభాలు పొందవచ్చని కలెక్టర్ పేర్కొన్నారు. రైతులకు సమీకృత వ్యవసాయం యొక్క ప్రాముఖ్యతను వివరించారు. వ్యవసాయం పట్ల సృజనాత్మక దృష్టితో ముందుకు సాగుతూ, పంటలతో పాటు కౌజు పిట్టల పెంపకం, మేకల పెంపకం, గేదెల పెంపకం, చేపల పెంపకం, కూరగాయల సాగు వంటి అనుబంధ జీవనోపాధులను అభివృద్ధి చేసుకోవడం ద్వారా రైతుల ఆదాయం విస్తృతమవుతుందని తెలిపారు. ఈ విధానం ద్వారా వ్యవసాయం స్థిరంగా నిలవడమే కాకుండా రైతుల ఆర్థిక స్థితి కూడా మెరుగుపడుతుందని ఆయన వివరించారు. పంట రక్షణకు తగిన చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించడంతోపాటు, ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఎప్పటికప్పుడు ధాన్యం కొనుగోలు జరుగుతుండేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం అన్ని విధాలుగా కృషి చేస్తుందని, ప్రతి రైతు సమస్యకు త్వరితగతిన పరిష్కారం కల్పించేందుకు జిల్లా పరిపాలన కట్టుబడి ఉందని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ పరిశీలనలో కలెక్టర్ వెంట జిల్లా వ్యవసాయ శాఖ అధికారి బాబురావు, ఏ డి ఏ లాల్ చంద్, వ్యవసాయ శాఖ అధికారి అన్నపూర్ణ సంబంధిత శాఖల అధికారులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# పంట నష్ట తీవ్రతను పరిశీలించిన వ్యవసాయ అధికారులు

- పాల్గొన్న జిల్లా వ్యవసాయ అధికారి డీ.పుల్లయ్య

**టీ మీడియా ,అక్టోబర్ 30, కామేపల్లి:**
మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ఆదేశానుసారం గురువారం నాడు జిల్లా వ్యవసాయ శాఖ అధికారి డీ .పుల్లయ్య మరియు ఖమ్మం సహాయ వ్యవసాయ సంచాలకులు, కొంగర వెంకటేశ్వరరావు కామేపల్లి మండలంలో విస్తృతంగా పర్యటించి అధిక వర్షాలకు పంటల పరిస్థితిని సమీక్షించి, పరిశీలన పరిశీలన చేసి. ఇందులో భాగంగా కామేపల్లి గ్రామంలో కామేపల్లి వాగు దగ్గర మునిగిపోయిన వరి పంట పంటను పరిశీల చేసి రైతులకు పలు సూచనలు చేసినారు . ప్రస్తుతం కామేపల్లి మండలంలో వరి పంట పొట్ట దశ నుంచి సుంకు దశ, పాలు పోసుకునే దశలో ఉన్నది.పొలం నుండి మురుగునీటిని త్వరగా బయటకు తీసివేయాలి పంట కోతలు



ఉన్నట్లయితే పడిపోయిన పంటను జడలు కట్టడం ద్వారా నిటారుగా ఉంచి మరియు మొలకెత్తడాన్ని నివారించుటకు గాను 5 శాతం ఉప్పు ద్రావణాన్ని పిచికారి చేసుకోవాలి .పంట కోసిన తర్వాత అధిక వర్షాలు వచ్చినట్లయితే నీటిని తీసేసి కోసిన పనులను ఆరబెట్టి 5 శాతం సాధారణ ఉప్పు ద్రావణాన్ని పిచికారి చేసుకోవాలి తర్వాత అదును చూసి నూర్పిడి చేసుకోవాలని సూచించినారు .భారీ వర్షాలు కూసే అవకాశం ఉన్న రోజులలో పంట పొలాల్లో ముందుగా మందులను పిచికారీ చేయడం తాత్కాలికంగా వాయిదా వేయాలనీ సూచించారు. ప్రస్తుతము వాతావరణ పరిస్థితులలో అగ్గి తెగులు మరియు మెడ విరుపు నివారణకు 1.5 మిల్లీలీటర్లు ఐసో ప్రోలేన్ లేదా 2.5 మీ.ల్లీ ట్రైసైక్లోజోల్ ం మామకో జబ్ పిచికారి చేసుకోవాలని సూచించినారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ శాఖ అధికారి బి. తారా దేవి, కామేపల్లి క్లస్టర్ వ్యవసాయ విస్తరణ అధికారి పి .వేదిత, కామేపల్లి ప్రాథమిక సహకార సంఘం సీఈవో గాదె నాగయ్య ,రైతులు అజ్మీర రాందాస్ కోర్ర రాములు అజ్మీరా శంకర్ తదితరులు పాల్గొన్నారు.



## కృంగిన పాత లింగాల పెద్ద చెరువు కట్ట కట్ట

- బలోపేతానికి చర్యలు వేగవంతం

**టీ మీడియా, అక్టోబర్ 30 ,కామేపల్లి:**
మొంథా తుఫాను ప్రభావంతో కురిసిన భారీ వర్షానికి కామేపల్లి మండలంలోనిపాత లింగాల పెద్ద చెరువు కట్ట బుధవారం కృంగింది. చెరువు కట్ట మధ్యలో అలుగు వద్ద కృంగింది. ఈ విషయాన్ని రైతులు, గ్రామస్తులు తెలుసుకున్న లింగాల మాజీ



ఎంపీటీసీ సభ్యులు రామ్ రెడ్డి జగన్నాథ రెడ్డి హుటా హుటిన కృంగిన ప్రదేశానికి చేరుకొని పరిస్థితిని ఇరిగేషన్, మండల అధికారుల దృష్టికి తీసుకువెళ్లారు. దీంతో వారు స్పందించి అలుగు పక్కన జోరు వానలో జెసిబి తో కొంత భాగం గండి కొట్టి వరద నీటిని బయటికి పంపించారు. కృంగిన ప్రదేశంలో 40 ట్రిప్పుల మట్టిపోసి చెరువు కట్ట బలోపేతానికి చర్యలు తీసుకున్నారు. పొంచి ఉన్న ప్రమాదాన్ని అధికారులు నివారించడంతో రైతులు, గ్రామస్తులు శాంతించారు. చెరువు కట్ట కృంగకుండా నీరు వృధాగా పోకుండాశాశ్వతమైన చర్యలను తీసుకోవాలని వారు ముక్తకంఠంతో కోరుతున్నారు. చెరు వు కట్ట కృంగిన సమాచారాన్ని తెలుసుకు న్న జడ్పీ సీఈవో దీక్షారైనా, తాసిల్దార్ సిహెచ్ సుధాకర్, ఎంపీడీవో జి. వీందర్ పాత లింగాల పెద్ద చెరువును సందర్శిం చారు. అలుగు వద్ద నెలకొన్న పరిస్థితిని పరిశీలించారు. కట్ట దెబ్బ తినకుండా అన్ని చర్యలు తీసుకోవాలని ఇరిగేషన్ అధికారులను కోరారు. ఇరిగేషన్ ఈ ఈ బి. కృష్ణ. డి ఈ బి.శంకర్, ఏ ఈ ఈ శ్యామ్ తదితరులు చెరువు కట్ట వద్ద మకాం వేసి ఎప్పటికప్పుడు పరిస్థితిని పర్యవే క్షి స్తున్నారు. చెరువు కట్ట దెబ్బ తినకుండా అన్ని చర్యలను యుద్ధప్రాతిపదికన చేపడుతున్నారు. వరద నీటి ఉధృతితో చెరువు కట్ట దెబ్బ తినకుండా వారు తగు చర్యలను చేపట్టారు. అలుగును వెడల్పు చేసి వరద నీటిని బయటికి పంపించ డంతో చెరువు కట్టకు ప్రమాదం తప్పింది.

# నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలి

- సర్వేలను చేసిపరిహారం అందించాలి
- అఖిలభారత రైతుకూలీ సంఘం

**టీ మీడియా ,అక్టోబర్ 30 ,కామేపల్లి:**
అధికంగా వర్షాలు కురవడం వలన, గత మూడు రోజులుగా మొంథా తుఫాను వలన ఎడతెరపి లేని వర్షాలు కురిసి మండలంలో విపరీతంగా పత్తి, మొక్కజొన్న, మిర్చి, వరి పంటలకు నష్టం జరిగిందని అఖిల భారత రైతు కూలీ సంఘం ఆధ్వర్యంలో కామేపల్లి మండలంలో ముచ్చర్ల, జాస్తిపల్లి, మద్దులపల్లి, సాతానీగూడెం, గోవింద్రాల, కామేపల్లి తదితర గ్రామాలలో పంట నష్ట సర్వేలను చేయడం జరిగింది. అనంతరం కామేపల్లి మండలం తహసీల్దార్ కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ ఖమ్మం డివిజన్ కార్యదర్శి కోలా లక్ష్మీనారాయణ పాల్గొని మాట్లాడారు.ఖమ్మం జిల్లాలో విపరీతమైన వర్షాలు కురవడం వలన అనేక




పంటలు ధ్వంసం అయ్యాయన్నారు. పత్తి, మొక్కజొన్న, తడిసి మొక్కలు వస్తున్నాయన్నారు. తీయడానికి సిద్ధంగా ఉన్న పత్తి చేలు కనీసం చేయి పెట్టడానికి వీలు లేకుండా తడిసి మొక్కలు వచ్చి నల్లబారుతుందన్నారు. కాయలు తడిసి మురిగిపోతున్నాయన్నారు. మొక్కజొన్న, మిరప తోటలు, వరి పంట తీవ్రంగా ధ్వంసం అయిందన్నారు. మిరప తోటలు అధిక వర్షాల వలన నీరు నిలిచి నీరుచిచ్చుపడి, ఊటబెట్టి మిరప చెట్లు చచ్చిపోతున్నాయన్నారు. గాలివానకు అనేక గ్రామాలలో పంట నేలమట్టం అయిందన్నారు. ప్రభుత్వం, ప్రభుత్వ యంత్రాంగం, అధికారులు, వ్యవసాయ శాఖ వారు, ఉద్యానవన శాఖ వారు అప్రమత్తమై వెంటనే పంట నష్ట సర్వేలను నిర్వహించాలన్నారు. నష్టపోయిన రైతాంగాన్ని పంట నష్టపరి హారం అందించి ఆదుకోవా లన్నారు. తడిసిన పత్తి, మొక్కజొన్న, వరి ధాన్యాన్ని ప్రభుత్వమే మద్దతు ధరలకు కొనుగోలు చేయా లన్నారు. మధ్య దళారీ దోపిడీని అరికట్టా లన్నారు. అన్ని మండలాలలో సీసీఐ కేంద్రాలు ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అఖిలభారతరైతుకూలీసంఘం(ఎఐకెఎంఎస్) కామేపల్లి మండల కార్యదర్శి ఆంగోత్ లాలు, మండల నాయకులు సిరిపురపు సూర్యం, ఆముదాల వెంకటేశ్వర్లు, లక్ష్మయ్య, షేక్ పాషా, రైతాంగం తదితరులు పాల్గొన్నారు.




## అవినీతి రహిత సమాజాన్ని నిర్మించండి

- పవర్ గ్రిడ్ కార్పొరేషన్ ఇంచార్జ్ అంకం పవన్ కుమార్

**టీ మీడియా, అక్టోబర్ 30, కామేపల్లి:**
అవినీతిని నిర్మూలించి అవినీతి రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని పవర్ గ్రిడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ బూడిదంపాడు స్టేషన్ ఇంచార్జ్,డీజీఎం అంకం పవన్ కుమార్ పిలుపునిచ్చారు.విజిలెన్స్ అవగా హన వారోత్సవాల్లో భాగంగా గురువారం
బూడిదంపాడు గ్రామంలో అవినీతికి వ్యతిరేకంగా భారీ ర్యాలీ నిర్వహించారు. పవర్ గ్రిడ్ ఉద్యోగులు అవినీతి రహిత సమాజ నిర్మాణ ప్రాధాన్యతను వివరించా రు.ఖమ్మం పవర్ గ్రిడ్ ఉద్యోగులు,ఏఎం సీ సెక్యూరిటీ గార్డులు,సహాయక సిబ్బంది వాకథాన్ కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా పవన్ కుమార్ మాట్లాడుతూ సమాజంలో అవినీతిని అరికట్టాలని, నిజాయితీ, సమగ్రతను నిలబెట్టాలని,నిబద్ధతతో పని చేయాలని కోరారు.అవినీతికి వ్యతి రేకంగా పోరాడుతామని ప్రధాన సెంటర్లో సమిష్టిగా ప్రతిజ్ఞ నిర్వహించారు.వ్యక్తిగ తంగా,వృత్తిపరమైన జీవితాల్లో అవినీతికి వ్యతిరేకంగా పనిచేస్తామని స్పష్టం చేశారు.ఈ వాకథాన్ సమగ్రత,సంస్కృతిని పెంపొందించడం తో పాటు అవినీతి నిరోధం అందరి బాధ్యత అనే లక్ష్యంతోవిజయవంతంగా నిర్వహించడం జరిగిం ది.అవినీతిని నిర్మూలించి సమాజాన్ని నిలబెట్టాలని, సమృద్ధి కోసం అవినీతికి చెక్కు పెట్టాలని పెద్ద పెట్టిన నినాదాలు చేస్తూ తొలుత భారీ ర్యాలీ నిర్వహించారు.జాగ్రత్తగా ఉండి ప్రజల్లో ఈ మేరకు చైతన్యాన్ని నింపాలని, దేశ ప్రగతి కోసం అవినీతిని తుడిచిపెట్టడం ఎంతో అవస రం అన్నారు.స్వర్ణయుగం కోసం అవినీతి ని అరికడదామని ముగింపు కార్యక్రమం లో డీజీఎం పవన్ కుమార్ కోరారు.




## హమాలీ కుటుంబానికి బియ్యం వితరణ

**టీ మీడియా, అక్టోబర్ 30, సింగరేణి (కారేపల్లి):**
కారేపల్లిలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన మసీద్ బజార్ హమాలీ కసగాని రామారావు కుటుంబానికి హమాలీ వర్కర్స్ యూనియన్(సీఐటీయు) గురువారం బియ్యం వితరణ చేసింది. హమాలి కసగాని రామారావు చిత్రపటానికి పూలమాలలు వేసిన కారేపల్లి స్టేషన్ బజార్ హమాలీ వర్కర్స్ యూనియన్ నాయకులు రామారావు కుటుంబసభ్యులను పరామర్శించి 50 కేజీల బియ్యంను అందజేశారు. హమాలీల హక్కుల పోరాటంలో ముందుండే రామారావు మృతి చెందటం విచారకమని హమాలి వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు ఆరెల్లి శ్రీరాములు అన్నారు. హమాలీల సంక్షేమానికి సమగ్రచట్టం కావాలని సీఐటీయు పోరాటాలు చేస్తుందని దాని ద్వారా హమాలీ కుటుంబాలకు రక్షణ ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాయుడు, మేకల తిరపయ్య, సంపత్, తురక కోటయ్య, రాబోతు కోటయ్య, సైదులు, తదితరులు పాల్గొన్నారు.




## కొత్త పీఆర్సీ ప్రకటించాలి

- పెండింగ్ డీఏలను విడుదల చేయాలి
- యూటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు చావ.రవి

**టీ మీడియా, అక్టోబర్ 30, సింగరేణి (కారేపల్లి) :**
తెలంగాణ రాష్ట్రంలోని రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయులకు వేతనాలపై వేసిన పీఆర్సీ నివేదికను వెంటనే ప్రకటించి, అమలు చేయాలని టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు చావ రవి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం సింగరేణి మండలంలో వివిధ పాఠశాలలను సందర్శించిన చావ రవి ఉపాధ్యాయులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పెండింగ్ లో ఉన్న ఐదు విడతల కరువు భత్యం లను వెంటనే ప్రకటించాలని, దీర్ఘకాలికంగా పెండింగ్ లో ఉన్న పదవీ విరమణ పొందిన ఉద్యోగుల పెన్షనరీ బెనిఫిట్స్ బిల్లులను వెంటనే మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.ఉద్యోగ, ఉపాధ్యాయుల పెండింగ్ బిల్లుల్కైన జీపీఎఫ్ లోన్స్, పార్ట్, ఫైనల్స్, టీఎస్జీఎల్ఐ, సరెండర్ బిల్లులు ,మెడికల్ బిల్లులను వెంటనే మంజూరు కాక ఇబ్బందులు పడుతున్నారన్నారు. వారిపై వెంటనే చర్యలు తీసుకోవాలన్నారు. పర్యవేక్షణాధికారి పోస్టుల్కైన డీఈవో, డిప్యూటీ డిఇఓ, ఎంఈఓ పోస్టులను పదోన్నతి ద్వారా భర్తీచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పారుపల్లి నాగేశ్వరరావు, సింగరేణి మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కేవీ. కృష్ణారావు, బానోత్ మంగీలాల్, మండల కార్యదర్శి ఏటుకూరు నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## చేపల వేటకు వెళ్లి యువకుడు గల్లంతు

**టీ మీడియా అక్టోబర్ 30 కామేపల్లి:**



చేపల వేటకు వెళ్లిన ఓ యువకుడు గల్లంతైన సంఘటన గురువారం చోటుచేసుకుంది. మండలంలోని గోవింద్రాల గ్రామానికి చెందిన బానోత్ శ్రీనివాస్ (30) గురువారం తన ఇంటి వద్ద నుండి బయలుదేరి పాత లింగాల చెరువు వాగులో చేపలు పట్టేందుకు వెళ్లి కాలు జారి వాగులో పడి గల్లంతు అయ్యాడని కుటుంబ సభ్యులు తెలిపారు. పోలీసులు అతని కోసం వాగులో ముమ్మరంగా గాలింపు చర్యలు చేపట్టారు. ఇప్పటివరకు అతని ఆచూకీ లభించలేదు.



## రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

**టీ మీడియా ,అక్టోబర్ 30, కామేపల్లి:**

తుఫానుతో దెబ్బతిన్న పత్తి మిర్చి వరి తదితర పంటల రైతులను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే ఆదుకోవాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం, రైతు సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మాదినేని రమేష్, బొంతు రాంబాబు లు డిమాండ్ చేశారు, గురువారం కామేపల్లి మండల కేంద్రం వద్ద దెబ్బతిన్న పత్తి పంట వరి, మొక్కజొన్న పంటలను సిపిఎం, రై సంఘం బృందం పరిశీలించింది, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర బిజెపి ప్రభుత్వం రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం తక్షణం జరిగిన నష్టాన్ని అంచనా వేసి తగిన స్థాయిలో రైతులను ఆర్థికంగా సాయం చేసి ఆదుకోవాలని డిమాండ్ చేశారు, ప్రభుత్వాలు ఆదుకోకపోతే రైతులు దివాలా తీసి ఆత్మహత్యలకు పాల్పడే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు, వెంటనే ప్రభుత్వాలు జరిగిన నష్టాన్ని అంచనా ఏసి తక్షణమే నష్టపరిహారం అందించాలని కోరారు, పర్యటనలో సిపిఎం డివిజన్ కమిటీ నాయకులు చింతనిప్పు చలపతిరావు బాదావత్ శ్రీనివాస్, రైతు సంఘం జిల్లా నాయకులు వరప్రసాద్, ప్రతాపనేని వెంకటేశ్వరరావు, కొంగర సుధాకర్, రుద్రాక్షల నరసింహ చారి, సత్యనారాయణ, ఉప్పుతల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



## వరి కోతలను వాయిదా వేసుకోవాలి

- వ్యవసాయ అధికారి సతీష్

**టీ మీడియా ,అక్టోబర్ 30, ఇల్లెందు:**

వర్షాలు పడుతున్న నేపథ్యంలో వరి కోతలను వాయిదా వేసుకోవాలని మండల వ్యవసాయ శాఖ అధికారి సతీష్ అన్నారు. మొంథా తుఫాన్ ప్రభావంతో తడిచిన పంటలను గురువారం కొత్తగూడెం జిల్లా ఇల్లెందు మండల పరిధిలో సందర్శించి ఆయన మాట్లాడారు. భారీ వర్షాల నేపథ్యంలో పంటలకు ఎరువులు వేయొద్దని సూచించారు. ఆరబెట్టిన గింజలను టార్పాలిన్ కవర్ల కింద కప్పి ఉంచాలన్నారు. నల్లరేగడి నేలల్లో తేమ ఎక్కువ రోజులు నిలిచి పంటలు కుళ్లిపోయే ప్రమాదముందన్నారు.వర్షం నీటిని త్వరగా బయటికి పంపించాలని సూచించారు. మండలంలో వరి పంటపై ప్రాథమికంగా ఆరు గ్రామాలలో 426 ఎకరాల్లో పంట నష్టం జరిగిందన్నారు. మిర్చి తోటలు 50 ఎకరాలలో నష్టం జరిగిందని ప్రాథమిక విచారణలో అంచనా వేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ విస్తీర్ణ అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యాన్ని మద్దతు ధరపై కొనుగోలు చేయాలి

- అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి

**టీ మీడియా అక్టోబర్ 30,కల్లూరు:**



కొనుగోలు కేంద్రానికి వచ్చే నాణ్యమైన ధాన్యాన్ని త్వరితగతిన మద్దతు ధరపై కొనుగోలు చేయాలని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి ఆదేశించారు. అదనపు కలెక్టర్, కల్లూరు వ్యవసాయ మార్కెట్ యార్డు నందు ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ జిల్లాలో రైతులు పండించిన వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియ కట్టుదిట్టంగా నిర్వహించాలని , ప్రతి రోజు కొనుగోలు కేంద్రాలకు వచ్చే రైతుల వివరాలు, వారు తీసుకువచ్చిన వడ్ల వివరాలను రిజిస్టర్లలో నమోదు చేయాలని, వడ్ల తేమశాతం ఎప్పటికప్పుడు రికార్డ్ చేసి కొనుగోలు చేయాలని అధికారులను ఆదేశించారు. మద్దతు ధరపై నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు చేసిన వెంటనే సంబంధిత మిల్లులకు తరలించాలని, ఎటువంటి ఆలస్యం జరగడానికి వీలులేదని అదనపు కలెక్టర్ స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. కొనుగోలు కేంద్రాల వద్ద అకాల వర్షాల దృష్ట్యా పంట నష్టపోకుండా అవసరమైన టార్ఫాలిన్ కవర్లు సిద్ధం చేసుకోవాలని అదనపు కలెక్టర్ సూచించారు. కొనుగోలు చేసిన వడ్ల వివరాలను వెంటనే ఓపిఎంఎస్ లో నమోదు చేస్తూ రైతులకు త్వరగా ధాన్యం డబ్బుల చెల్లింపులు జరిగేలా చూడాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. అనంతరం జిడిపల్లి లోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని అదనపు కలెక్టర్ పరిశీలించారు. ఈ పర్యటనలో అదనపు కలెక్టర్ వెంట జిల్లా పౌర సరఫరాల సంస్థ మేనేజర్ శ్రీలత, జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి చందన్ కుమార్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యమనాయకులకు పురిటిగడ్డ

(మొదటిపేజీ తరువాయి...)



ఎదగాలని సమాజానికి సేవ చేయాలని జమిలి తపించడం గొప్ప విషయమన్నారు. సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ మాట్లాడుతూ మూడు శోభన్ లాంటి పోరాట వీరుడికి జన్మనిచ్చిన తల్లి మూడు జమ్లి అని, ఆమె స్పూర్తితో ప్రజా ఉద్యమాలలోకి తమ వారసులను పంపించాలని కోరారు. అంతకుముందు జమిలి కుటుంబ సభ్యులు మూడ్ శోభన్, మోహన్, రవి, కుమార్తె లలిత, అల్లు బాలు లకుబ్ సానుభూతిని తెలిపారు. ఈకార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్, ఎండి అబ్బాస్, ఖమ్మం, భద్రాద్రికొత్తగూడెం జిల్లాల కార్యదర్శులు నున్నా నాగేశ్వరావు, మచ్చ వెంకటేశ్వర్లు, రాష్ట్ర కమిటీ సభ్యులు బుర్రి ప్రసాద్, స్కైలాబ్ బాబు, శ్రీరాం నాయక్, అన్నవరపు కనకయ్య, మాచర్ల భారతి, బండి రమేష్, ఎస్టీఎఫ్ జాతీయ కన్వీనర్ చావా రవి, పిట్టల రవి, డివైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి కోట రమేష్, సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు భూక్య వీరభద్రం ,బంతు రాంబాబు, మాదినేని రమేష్, ఎర్రా శ్రీనివాసరావు, రేపాకుల శ్రీనివాస్, కొలగాని బ్రహ్మాచారి, అన్నవరపు సత్యనారాయణ, లిక్కి బాలరాజు, జిల్లా కమిటీ సభ్యులు కొండబోయిన నాగేశ్వరావు, మెరుగు రమణ, ఎస్ఏ నబి, నవీన్ రెడ్డి, బషీర్, భూక్య రమేష్, మండల కార్యదర్శి కె.నరేంద్ర, వజ్జా రామారావు, కొండబోయిన ఉమావతి, ఇల్లందు మున్సిపల్ మాజీ చైర్మన్ డి. వెంకటేశ్వర్లు, కోటమైసమ్మ దేవస్థానం చైర్మన్ పర్సా పట్టాబి రామారావు, సీపీఐ(ఎంఎల్) మాస్ లైన్ నాయకులు తేజ్యానాయక్, కాంగ్రెస్ మహిళా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు పగడాల మంజుల, నాయకులు దేవ్లా నాయక్, టీటీటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఇస్లావత్ లక్ష్మణ్ నాయక్, టీడీపీ మండల అధ్యక్షులు పోలూరి రామారావు, నాయకులు కేసగాని రామ్మూర్తి, కేలోత్ రవి, ఆర్.మంగయ్య, కేసగాని ఉపేందర్, చందర్, సైదులు, కరకపల్లి రాయమల్లు, ఎన్. రమేష్ రైల్వే, సీతారాములు, కిరణ్, క్రిష్ణ, సురేష్, గోపాల్, అబ్బాస్ పాల్గని నివాళులు అర్పించారు.



## గ్రామంలోకి వరద నీరు

**టీ మీడియా అక్టోబర్ 30,కోదాడ:**

కోదాడ మండల పరిధిలో మంగలి తండా గ్రామంలో ఉన్న ఎన్ ఎస్ పి కాలువ ఆక్రమణకు గురికావడంతో దాని నుంచి వచ్చే వరద నీరు గ్రామంలోకి చేరడంతో గ్రామస్తులు అనేక ఇబ్బందులు పడుతున్నారు. గ్రామ శివారులో కొంతమంది ఎన్ఎస్పి కాలువను ఆక్రమించుకొని దానిపై కొంతమంది గునలు వేయడం తో ఈ పరిస్థితి దాపురించింద నీ గ్రామస్తులు వాపోతున్నారు. వరద నీరు ఓ వృద్ధురాలి ఇంట్లోకి చేరడంతో చేసేదేం లేక వరద నీటిలోనే స్టూల్ వేసుకొని కూర్చుంది. అన్నం వండుకునే పరిస్థితి లేదని వాపోయింది. ఎన్ ఎస్ పి అధికారులకు ఎన్నిసార్లు విన్నవించుకున్న ఫలితం లేదని గ్రామస్తులు పేర్కొంటున్నారు. ఎప్పుడు వరదలు వచ్చిన గ్రామస్తులు బిక్కుబిక్కున బతకాల్సిన పరిస్థితి ఏర్పడింది అని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే అనేకమార్లు వరద నీరు గ్రామంలోకి చేరిందని వరద నీరు వల్ల అనేక రోగాలు వస్తున్నాయని గ్రామస్తులు తెలుపుతున్నారు. అధికారులు ప్రజాప్రతినిధులు స్పందించి తమకు న్యాయం చేయాల్సిందిగా కోరుతున్నారు.

## శిశు విక్రయాలు విక్రయిస్తే కఠిన చర్యలు

- ఐసిడిఎస్ సిడిపివో ఆస్త అంజుమ్..

**టీ మీడియా అక్టోబర్ 30,నకిరేకల్:**



శిశువిక్రయాలు చట్ట విరుద్ధమని దత్తత పేరుతో ఎవరైనా శిశువిక్రయాలు జరిపితే చట్టపరంగా చర్యలు తీసుకుంటామని ఐసిడిఎస్ సిడిపిఓ అస్రా అంజుం పేర్కొన్నారు. గురువారం మండలంలోని నకిరేకల్, నోముల, మండలాపురం గ్రామాలలో వివిధ ఇండ్లను సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఎవరికైనా దత్తత కావాలంటే కారా వెబ్సైట్ నుండి ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. అనంతరం ఇద్దరు ఆడపిల్లల తల్లి, బాలింత గృహ సందర్శనకు వెళ్లి శిశువిక్రయాలు, అక్రమ రవాణా, బాల్య వివాహాల గురించి అవగాహన కల్పించారు. ఆమె వెంట ఐసిడిఎస్ సూపర్వైజర్లు సునీత, భవాని, అంగన్వాడి టీచర్లు పి. నాగమణి, కవిత పాల్గొన్నారు.

## పాఠశాల సమీపంలో దుకాణాలను తనిఖీ

**టీ మీడియా అక్టోబర్ 30: ముదిగొండ :**



సీఐ మురళీ ఆదేశాలు మేరకు పాఠశాలల సమీపంలో దుకాణాల్లో మత్తు పదార్థాలైన గుట్కాలు,అంబర్లుగురించి గురువారం తనిఖీ లు నిర్వహించారు.. యువత, విద్యార్థులు చెడు వ్యాసనాలకు బానిసయ్యే మత్తు పదార్థాలు విక్రయిస్తే చర్యలు తీసుకుంటాంఅని హెచ్చ రించారు. విద్యార్థులు చెడు వ్యసనాలకు బానిసై అయిపోతున్నారన్నారు. కళాశాల,పాఠశాలల సమీపంలో ఎవరైనా అనుమానిత వ్యక్తులు సంచరిస్తే పోలీసులకు సమాచారం అందించాలి. విద్యార్థినులు కళాశాల, పాఠశాలకు వెళ్లే సమయాల్లో ఈ టీచింగ్ లాంటివి చేపట్టే వారిపై కఠిన చర్యలు ఉంటాయి. కళాశాల, పాఠశాలల సమీపంలో పోలీస్ పెట్రోలింగ్ నిర్వహించడం జరుగుతుందిఅన్నారు. తనిఖీ చేసి, మత్తు పదార్థాలు విక్రయించొద్దని దుకాణదారులకు హెచ్చరించారు.తనిఖీ ల్లో ఎస్సై కృష్ణ ప్రసాద్, హరిత, సిబ్బంది, పాల్గొన్నారు